# <u>డైస్పోరా పిల్లలకు స్కాలర్షిప్ ప్రోగ్రాం</u>

ఆగష్టు 24, 2016

1. పర్సన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్ (PIO) మరియు నాన్-రెసిడెంట్ ఇండియన్స్ (NRIs) యొక్క పిల్లలు భారత విశ్వవిద్యాలయాలలో/సంస్థలలో అనేక రంగాలలో (వైద్య శాస్త్రం మరియు దానికి సంబంధించిన రంగాలు కాకుండా) అంటే ఇంజనీరింగ్/టెక్నాలజి, హుమనీటిస్/లిబరల్ ఆర్ట్స్, కామర్స్, మేనేజ్మెంట్, జర్నలిజం, హోటల్ మేనేజ్మెంట్, అగ్రికల్చర్/యానిమల్ హస్బండ్రి వగైరా వంటి రంగాలలో ప్రొఫెషనల్ మరియు నాన్- ప్రొఫెషనల్ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు చదివేందుకు గాను డైస్పోరా పిల్లలకు స్కాలర్షిప్ ప్రోగ్రాం (SPDC) తోడ్పడుతుంది.

2. ట్యూషన్ ఫీ, అడ్మిషన్ ఫీ మరియు అడ్మిషన్ తరువాతి ఖర్చులకై అంటే భోజన ఖర్చులు కాకుండా హాస్టల్ ఫీ కొరకు స్కాలర్షిప్ డబ్బు ఇవ్వబడుతుంది. మొదటి సంవత్సరంలో, NIT లలో మరియు డైరెక్ట్ అడ్మిషన్ ఆఫ్ స్టూడెంట్స్ అబ్రాడ్ (DASA) స్కీమ్ క్రింద కవర్ చేయబడ్డ విద్యా సంస్థలలో చదివే విద్యార్థులకు మొత్తం వార్షిక ఖర్చులో 75% వరకు పాక్షిక ఆర్థిక సహాయం, గరిష్టంగా US$ 4000 వరకు ఇవ్వబడుతుంది.

3. 2015-16 సంవత్సరంలో SPDC సమీక్షించబడింది. 2016-7 విద్యా సంవత్సరంలో ఆధునీకరించబడిన SPDC ఈ క్రింది విశేష అంశాలతో కూడి వుంటుంది:
    - ఈ స్కీమ్ 40 దేశాల నుండి 66 దేశాలకు, 17 ECR దేశాలతో సహా, వ్యాప్తి చేయబడింది.
    - స్కాలర్షిప్పుల సంఖ్య 100 నుండి 150 కు పెంచబడింది అందులో 50 స్లాట్లు ECR దేశాలలోని భారత కార్మికుల పిల్లలకు కేటాయించబడ్డాయి. ఈ 50

స్లాట్లలో, 1/3 వంతు స్లాట్లు భారత్ లో చదువుతున్న ECR దేశాలలోని భారత కార్మికుల పిల్లల కొరకు రిజర్వ్ చేయబడ్డాయి.

- అన్నీ వర్గాల విద్యార్థులకు ఆదాయ ప్రమాణాలు వర్తించబడతాయి.
- స్కాలర్షిప్పులు ఈ క్రింది కోర్సులు చేసేందుకు ఇవ్వబడతాయి:
  - ➢ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు ఇస్తున్న భారత కేంద్ర విశ్వవిద్యాలయాలలో
  - ➢ NAAC చేత " A " గ్రేడ్ ఇవ్వబడిన విద్యా సంస్థలలో; మరియు
  - ➢ DASA స్కీమ్ చేత కవర్ చేయబడిన విద్యా సంస్థలలో అనగా, నేషనల్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజి (NITs), స్కూల్స్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (SPAs), ఇండియన్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజి (IITs)

- ఇన్ఫర్మేషన్ టెక్నాలజి, B.Sc (నర్సింగ్) మరియు B.Pharma కోర్సులు స్కాలర్షిప్పులకు అర్హత కలిగిన కోర్సులుగా చేయబడ్డాయి.
- ఈ-గవర్నన్స్ యంత్రాంగంలో, ఆన్లైన్ దరఖాస్తుకు మరియు ప్రోసెసింగ్ కొరకు SPDCINDIA.GOV.IN అనే పోర్టల్ తయారుచేయబడింది.
- దరఖాస్తులు ఆగష్టు 23, 2016 నుండి సెప్టెంబర్ 23, 2016 వరకు ఆన్లైన్ లో జమ చేయవచ్చు.
- స్కాలర్షిప్పు పొందినవారి జాబితా అక్టోబర్-నవంబర్ 2016 లో ప్రకటించబడుతుంది.

న్యూ ఢిల్లీ
ఆగష్టు 24, 2016